నమస్తే కు స్పందన

పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేయించిన అధికారులు

బడంగ్ పేట్, మార్చి 20: ఫిర్యాదు చేసిన పట్టించుకోరా అనే కథనం నమస్తే తెలంగాణలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంచినీళ్లు నేల పాలు కాలనీవాసులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్న అంశంపై అధికారులు పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేయించారు. ఒక మంచినీళ్లు నేల పాలు కాకుండా ఉంటాయని కాలనీవాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వేసవికాలంలో లీకేజీలు ఎక్కడున్నా చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

ఇంటి వద్దకే సీతారాముల కల్యాణ తలంబ్రాలు

హయత్‌నగర్, మార్చి 20: ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే డెలివరీ చేయనున్నట్లు హయత్‌నగర్ డిపో-1 మేనేజరు జలగం విజయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామనవమి కల్యాణ తలంబ్రాల కోసం భక్తులు ముందు గా బుకింగ్ చేసుకోవాలని, తలంబ్రాల ప్యాకెట్ ధర రూ.151గా నిర్ణయించామని పేర్కొన్నారు. అందులో రెండు ముత్యాలు కూడా ఉంటాయని వెల్లడించారు. పూర్తి వివరాలకు 73861 87599 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

కార్పొరేట్ కు దీటుగా విద్యాబోధన

మన్సూరాబాద్, మార్చి 20: కార్పొరేట్‌కు దీటుగా గురుకులాల్లో విద్యార్థులకు విద్యాబోధనలు చేస్తున్నారని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రశంసించారు. వివేకానందనగర్ కాలనీలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్రీయ బాల్ స్వస్థియా కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులకు కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. హాస్టల్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, అనిల్‌కుమార్, వీణ, శ్రీలత, హరీష్‌రెడ్డి, నవీన్, సిద్దు, రమేష్‌చారి పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి

- ఫోర్త్ సిటీ పేరిట రైతులను ఆగం చేస్తే పోరాటం తప్పదు: పగడాల యాదయ్య

సమావేశంలో మాట్లాడుతున్న పగడాల యాదయ్య

కందుకూరు, మార్చి 20: రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్ సిటీ పేరిట రైతుల వద్ద బలవంతంగా భూసేకరణ చేస్తుందని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య విమర్శించారు. గురువారం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్‌తో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2013 చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్లో భూమి విలువకు మూడు రెట్లు చెల్లించాల్సి చెల్లించాల్సి ఉందని చెపారు. రైతులకు ఎంత నష్ట పరిహారం చెల్లిస్తున్నారనేది చెప్పకుండా, రైతుల సమ్మతం లేకుండా బలవంతంగా రైతుల నుండి భూసేకరణ చేయడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. ఫార్మాసిటీ పేరుతో సేకరించిన భూమిలో వేలాది ఎకరాలు రైతులకు కాకుండా బోగస్ పేర్లతో రాజకీయ నాయకులు కోట్లు కులగొట్టారని దీనిపైన న్యాయవిచారణ జరిపి నిజానిజాలు నిగ్గుతేల్చి డబ్బులు రికవరీ చేయడంతోపాటు అసలైన లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వాలని కోరారు. వాస్తవంగా భూసేకరణ చేస్తే రైతులతో మాట్లాడి వారికి సంబంధించిన రేటును ఒప్పించి తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతులతో సంప్రదించకుండా పోలీసులను పెట్టి రైతులను భయపెట్టి వేలాది ఎకరాల భూమిని ఫోర్త్ సిటీ, కేబుల్ సిటీ యూనివర్సిటీ, స్మార్ట్ సిటీ, త్రిపుల్ ఆర్ పేర్లతో బలవంతపు భూసేకరణ చేస్తున్నట్లు ఆరోపించారు. ఎగ్జిట్ 13 నుండి రంగారెడ్డి జిల్లా ఆకుతోటపల్లి వరకు 330 ఫీట్ల రోడ్డును రైతుల నుండి బలవంతంగా సేకరిస్తున్న ప్రభుత్వం రైతుల సమృద్ధి లేకుండానే కోట్లు విలువ చేసే భూములను రూ .60 నుంచి 70 లక్షలు చెల్లిస్తామనడం తగదన్నారు. దీంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రైతుల ఇష్ట ప్రకారంగా భూసేకరణ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ ఈ నెల 25న మండల పరిధిలోని ఆకుల మైలారం నుండి అన్నోజిగూడ మీర్ఖాన్పేట్, బేగరి కంచ, కుర్మిద్ద, సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల, యాచారం మండలంలోని మేడిపల్లి, నానక్‌నగర్ గ్రామాల్లో సీపీఎం జీపు జాతర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 27న ఆయా గ్రామాల్లో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రావిచెట్టు చందు, శ్రీశైలం, సాతూరి కృష్ణ, చిర్ర నరసింహ, బుడ్డిరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ అందజేత

జి.సోనీకి ట్రై సైకిల్ అందజేస్తున్న మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి

బడంగ్ పేట్, మార్చి 20: వికలాంగురాలికి ట్రై సైకిల్‌ను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా జి.సోనీకి అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఆమె అన్నారు. దివ్యాంగుల కోసం కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేశామన్నారు. వేలాది మందికి ట్రై సైకిల్స్ అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లావణ్య బీరప్ప, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, జనరల్ సెక్రెటరీ శీనునాయక్, గోపియాదవ్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజు, నాయకులు అవినాష్, సంరెడ్డి వెంకటరెడ్డి, వీరారెడ్డితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఎమ్మెల్సీ కవిత చొరవే...

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఎల్బీనగర్, మార్చి 20: బీసీల రాజకీయ రిజర్వేషన్ల కోసం, హక్కుల సాధనకు బీసీల గొంతుకగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిరంతరం పోరాటం చేసిందని బీసీ సంఘాల నాయకులు కొనియాడారు. బహుజన జాగృతి అధ్యక్షుడు సల్వాచారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పీ అండ్ టీ కాలనీ చౌరస్తాలో ఎమ్మెల్సీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడతు బీసీల పక్షాన కవిత వెన్నుదన్నుగా నిలబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని, ఈ ఘనత కవితకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ మహిళలు యూపీఎఫ్ నాయకులు దూగుంట్ల నరేష్ ప్రజాపతి, కృష్ణ, రాసమల్ల బాలకృష్ణ, మల్లెపాక, పర్వతం వాణి, విజయలక్ష్మి అరుంధ తి, వరలక్ష్మి, రాధిక, లక్ష్మి, మంజు, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

కవిత పోరాట ఫలితమే బీసీ బిల్లు

మన్సూరాబాద్: జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం ఫలితంగానే బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏలుకొండ రాంకోటి తెలిపారు. గురువారం సహారా స్టేట్స్‌కాలనీ సమీపంలో కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో గిరి, అరుణ్, వేణు, గోపి, శంకర్, నాని, సుధాకర్ గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి నినాదాలు చేస్తున్న కుమ్మర సంఘం నేతలు

హరీష్‌రావుపై కేసు కొట్టివేత.. సంబురాలు

మిఠాయిలు పంచుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

వనస్థలిపురం, మార్చి 20: మాజీ మంత్రి హరీష్‌రావుపై పెట్టిన కేసులను గురువారం హైకోర్టు కొట్టివేసిన సందర్భంగా బీఎన్‌రెడ్డి నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ యూత్ జిల్లా ఇన్‌చార్జి మాధవరం నర్సింహ్మారావు ఆధ్వర్యంలో యువకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే నాయకులను కేసులతో కట్టడి చేయాలనుకోవడం ప్రభుత్వ అవివేకమన్నారు. హరీష్‌రావు లాంటి సమర్థవంతమైన నాయకుడి గొంతు నొక్కలేరన్నారు. తప్పుడు కేసులపై న్యాయస్థానం తీర్పు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం శ్రీధర్, కావేటి రమేష్, హరీష్‌రావు, సింగిడి నవీన్, కోట్ల ప్రశాంత్‌రావు, భాస్కర్, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

ఎల్బీనగర్, మార్చి 20: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌గుప్తా అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న చైతన్యపురివాసి మిలన్‌కు రూ.2.25 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాన్యమైన ఉత్తమ సేవలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అంధుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో బొగ్గరపు శరత్ చంద్ర పాల్గొన్నారు.

నేటి నుంచి పది పరీక్షలు.. ఏర్పాట్లు పూర్తి

కందుకూరు, మార్చి 20: పదో తరగతి పరీక్షలు విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలు చేరుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మొత్తం 915 విద్యార్థుల పరీక్షలు రాయనున్నారు. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ మినహాయించి 778 మంది విద్యార్థులకు గాను నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు విద్యాధికారి నరసింహ తెలిపారు.

పేద ప్రజలకు సహాయం చేయాలి

రంజాన్ కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

సైదాబాద్, మార్చి 20: రంజాన్ మాసం పవిత్రను దృష్టిలో పెట్టుకొని పేద ప్రజలకు రంజాన్ కిట్లను అందజేసున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే బాలల అన్నారు. గురువారం అజంపుర డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడం ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. అదే విధంగా పలువురికి సోలార్ ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేసి, సిలిండర్లు, గ్యాస్ పోయ్యిలు, ఇతర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమమలో మజ్లీస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

కొప్పుల విఠల్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మన్సూరాబాద్, మార్చి 20: మనసురాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి 75వ జన్మదిన వేడుకలను గురువారం కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ ఆలయాల కమిటీ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దుర్గంపూడి సాంబిరెడ్డి, పోచబోయిన గణేష్‌యాదవ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి, పోచబోయిన జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, రుద్ర యాదగిరి, ఆనంద్‌యాదవ్, పారంభ నర్సింగ్‌రావు, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హోండా కంపెనీ కొత్తగా తయారుచేసిన క్యూ సి 1 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని గురువారం మలక్‌పేటలోని ఆది హోండా షోరూంలో హోండా జోనల్ మేనేజర్ కపిల్‌దేవ్, ఏరియా ఇన్‌చార్జి డి.సుజయ్, ఎండీ ముప్పా శ్రీనివాసులు, జీఎం రామకృష్ణాతో కలిసి మార్కెట్లోకి విడుదల చేశారు. జోనల్ మేనేజర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి ఎలక్ట్రిక్ వాహనాన్ని మలక్‌పేట షోరూంలో విడుదల చేశామని తెలిపారు. సింగిల్ చార్జింగ్‌తో 80కిలోమీటర్లు ప్రయాణించగల వాహనం, అందరికీ అందుబాటు ధరల్లో లభించనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదటి ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసిన కస్టమర్లకు షోరూం ఎండీ ముప్పా శ్రీనివాసులుతో కలిసి ఆయన వాహనాల తాళాలను కస్టమర్లకు అందజేశారు.

– మలక్‌పేట, మార్చి 20:

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం

సుజయ్‌నికేష్

హయత్‌నగర్, మార్చి 20: వేర్వేరు ఘటనల్లో ఓ ఇద్దరు యువకులు అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కాకినాడ జిల్లా ముల్లివారి వీధి, జగన్నాధపురానికి చెందిన బిశెట్టి సుజయ్‌నికేష్(23) ఈ నెల 17న జాబ్ ఇంటర్వ్యూ నిమిత్తం హైదరాబాద్‌కు తండ్రితో కలిసి వచ్చాడు. రాత్రి పూట విశ్రాంతి కోసం హయత్‌నగర్‌లోని లక్ష్మారెడ్డి పాలెం, అన్నపూర్ణ లారీ సర్వీస్ ఆఫీస్‌లో ఉన్నారు. రాత్రి 10 గంటలకు సుజయ్‌నికేష్, తండ్రి రుద్రేశ్వరరావు అక్కడే పడుకున్నారు. తెల్లవారి జామున చూడగా కొడుకు కనిపించలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

షేక్ బాబా

అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి హనుమాన్ నగర్ కాలనీకి చెందిన షేక్ బాబా(24), వృత్తి రీత్యా డ్రైవింగ్ పనులు చేస్తుంటాడు. ఈ నెల 16న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి, షేక్ బాబా పడుకున్నాడు. మారుసటి రోజు ఉదయాన్నే బయటకు వచ్చి తన తమ్ముడు షేక్ అక్బర్ పాషాకు ఫోన్ చేసి ఇంటి బయట బోర్ వేస్తున్నారు. పైన ఆరేసిన బట్టలు తీయమని కాల్‌చేసి చెప్పాడు. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు అక్బర్ పాషా తన అన్న షేక్‌బాబాకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. బాబా తిరిగి రాలేదు. అతని ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రియల్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

వనస్థలిపురం, మార్చి 20: గ్రేటర్‌లో రియల్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిటీ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమాకాంత్ తివారీ అన్నారు. ఈ సందర్భంగా తివారీ మాట్లాడుతూ నగరంలో రియల్ ఎస్టేట్ రంగంలో ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. వారిలో భరోసా నింపాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎల్బీనగర్, మార్చి 20: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. సరూర్ నగర్ సర్కిల్ ప్రాంతంలో కొత్తపేట ఎక్స్‌రోడ్ ఆటో స్టాండ్ దగ్గర తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్-సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ప్రైవేట్ రోడ్డు రవాణా ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కడారి రాములు, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ మల్లె పాక వీరయ్య హాజరైయ్యారు. వారు మాట్లాడుతూ రవాణా రంగాన్ని రక్షించు కోవడానికి కార్మికుల సమస్యల పరిష్కరించడానికి ఈ నెల 24న చలో పార్లమెంటును, ఈనెల 21న చలో ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్రాల కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలోని రవాణా రంగాన్ని రక్షించుకోవడానికి కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కరపత్రం విడుదలలో కార్మికులు సీహెచ్ వెంకన్న, జగదీష్, ఎస్.మహేష్‌గౌడ్, శ్రీను, ఇస్తాల్, వెంకటేశ్వరగౌడ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

200 పని దినాలు కల్పించాలి

కందుకూరు: జాతీయ ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జగన్ కోరారు .మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు కూలీని రూ.600 చెల్లించి పని ప్రదేశంలో వసులు కల్పించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం చెల్లిస్తున్న కూలీ గిట్టుబాటుకోవడం లేదని చెప్పారు. ఫొటో తీసే విధానానికి రద్దు చేయాలని కోరారు. దీనివల్ల అధికారుల అలసత్వం కనిపిస్తుందని, పేస్లిప్పులను ఇవ్వాలని కోరారు. ఏడాదికి 200 పని దినాలను కల్పించాలని కోరారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం పనులు చేయించాలని కోరారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఆరు గ్యారంటీలు అమ్ములు కావడంలేదని సబ్సిడీపై గ్యాస్ రావడం లేదని పేర్కొన్నారు. ఉపాధి హామీకి ఆత్మీయ భరోసా లింకు తీసివేయాలని చెప్పారు. భూమి లేని పేదలందరికీ గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జంగయ్య, మండల సీపీఎం మాజీ కార్యదర్శులు బుడ్డిరపు శ్రీనివాస్, అంకగాళ్ల కుమార్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు ఆమోదం.. చరిత్రాత్మక విజయం

మలక్‌పేట మార్చి 20: ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందటం చరిత్రాత్మక విజయమని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ అన్నారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం పొందటాన్ని హర్షిస్తూ టీపీసీసీ ఎస్సీసెల్ కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాలివాహననగర్ మాక్స్‌విజన్ చౌరస్తా వద్ద సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిల్లుతో దళిత ఉపకులాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్యా, ఉపాధి రంగాల్లో సమాన హక్కు లు లభించనున్నాయని అన్నారు. ఇన్నాళ్లు విద్యా, ఉపాధి రంగాల్లో తీవ్రంగా నష్టపోయిన దళిత ఉపకులాలు వర్గీకరణతో అభివృద్ధి చెందనున్నాయని ఆయన పేర్కొన్నారు. మూడు దశాబ్దాల పోరాటానికి ఫలితం లభించిందని, మాదిగ ఉపకులాలకు అన్నిరకాల మేలు జరగనుందని తెలిపారు. మాదిగ ఉపకులాలకు మేలు కలిగే విధంగా చర్యలు తీసుకుంటున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని టీపీసీసీ ఎస్సీసెల్ కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. దళిత జాతి తరపున సీఎంకు, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్, డాక్టర్ తరుణ్, దళిత సంఘాల నాయకులు బకరం యాదగిరి, వినోద్, కృష్ణ, రామచందర్, నరేందర్, జంగయ్య, కుమార్, మధుమోహన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేతకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి

సహారా స్టేట్స్‌కాలనీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ప్రతినిధులు

మన్సూరాబాద్, మార్చి 20: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో చేనేత, పవర్‌లూమ్ పరిశ్రమలు, కార్మికుల అభివృద్ధి కోసం కేవలం 371 కోట్లు నామ మాత్రంగా కేటాయించి చేనేతకు కాంగ్రెస్ మొండిచేయి చూపిందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ విమర్శించారు. 2025-26 బడ్జెట్లో చేనేత రంగానికి తగినన్ని నిధులు కేటాయించనందుకు, కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా గురువారం సంఘం ఆధ్వర్యంలో సహారా స్టేట్స్‌కాలనీ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, ఉపాధ్యక్షుడు వర్కాల చంద్రశేఖర్, నాయకులు పెంటయ్య, శేఖరయ్యా, గజం శ్రీశైలం, వల్లకాటి వెంకటేష్, గుండు గోవర్ధన్, చెరుపల్లి రవికుమార్, తిరందాస్ జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

స్పా ముసుగులో వ్యభిచారం.. అరెస్టు

మలక్ పేట మార్చి 20: స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న సెంటర్‌పై దాడులు చేసిన సీసీఎస్ స్పెషల్ టీం సభ్యులు విటుడితో పాటు ఏడుగురు మహిళలను అదుపులోకి తీసుకుని మలక్‌పేట పోలీసులకు అప్పగించారు. సలీం నగర్‌లోని లావణ్య స్పా సెంటర్‌పై సీసీఎస్ స్పెషల్ టీం పోలీసులు దాడులు నిర్వహించి విటుడుతో పాటు ఏడుగురు మహిళలను అదుపులోకి తీసుకొని మలక్‌పేట పోలీసులకు అప్పగించారు. అయితే వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళలంతా లోకల్ వాళ్లేనని బంగ్లాదేశీయులు ఎవరూ లేరని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, శుక్రవారం వారిని రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

కాబోయే భార్యతో మాట్లాడుతుండగా దాడి..

మలక్‌పేట, మార్చి 20: కాబోయే భార్యతో కారులో మాట్లాడుతుండగా, కారు వద్దకు వచ్చిన ఐదుగురు యువకులు అద్దాలు పగలగొట్టి భయభ్రాంతులకు గురిచేశారు. యువకులపై మలక్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం హయత్‌నగర్‌కు చెందిన వంశీకృష్ణ ఈ నెల 18న మలక్‌పేట పీఎస్ పరిధి హిల్‌గ్రౌండ్ వద్ద తనకు కాబోయే భార్యతో కారులో మాట్లాడుతు న్నాడు. కారు వద్దకు వచ్చిన ఐదుగురు అద్దాలు తెరవాలని వారిని భయభ్రాంతులకు గురిచేశారు. భయపడ్డ వంశీకృష్ణ కారును స్టార్ట్‌చేసి ముందుకు కదిలించటంతో దుండగులు కారు అద్దాలను ధ్వంసం చేశారు. వంశీ కొంతదూరం కారును ముందుకు వెళ్లనీయడంతో ముందున్న రెండు ద్విచక్ర వాహనాలను కారు ఢీ కొట్టింది. దీంతో కోపోద్రిక్తులైన ద్విచక్ర వాహన దారులు వంశీకృష్ణను కొట్టి పోలీసులకు అప్పగించారు. కాగా పోలీసులు వంశీకృష్ణపై యాక్సిడెంట్ కేసు నమోదు చేశారు. అయితే ఈ యాక్సిడెంట్ జరగడానికి ప్రధాన కారణం కారును వెంబడించిన ఐదుగురు దుండగులేనని, తనకు కాబోయే భార్యతో కారులో మాట్లాడుతుండగా, కారు వద్దకు వచ్చి హంగామా చేసి తమను బెదిరించి, భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా కారు పైకెక్కి అద్దాలను ధ్వంసం చేశారని వంశీకృష్ణ పోలీసులకు తెలిపారు. కారు బానట్‌పై కూర్చొని దారి కనిపించకుండా చేసి యాక్సిడెంట్‌కు కారకులైన ఐదుగురు దుండగులపై సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వంశీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మలక్ పేట పోలీసులు ఇరువురి పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

BEFORE THE NATIONAL COMPANY LAW TRIBUNAL HYDERABAD BENCH, HYDERABAD
Company Petition No.16/241/HDB/2024
IN THE MATTER OF THE COMPANIES ACT, 2013
AND
IN THE MATTER OF KATTA CORP. PRIVATE LIMITED

Between:
Madhav Srinivasa Venu Kondapalli & another. ...Petitioners
AND
Katta Corp. Private Limited, Rep. by its Director & others. ...Respondents

To
1. M/s. Vara Boomi Developers India Private Limited, Rep. by its Director, R/o. 2-4-1060, Nagole X Roads, Nagole, Hyderabad. TG-500 039.
2. Regional Director, Ministry of Corporate Affairs, IIIrd Floor, Corporate Bhavan, Bundlaguda, Nagole, Hyderabad.

Notice is hereby issued pursuant to the order of the Hon'ble National Company Law Tribunal Hyderabad Bench, in Company Petition No. 16/241/HDB/2024 filed by Madhav Srinivasa Venu Kondapalli & another against Katta Corp. Private Limited, Rep. by its Director & others posted on 04-04-2025 for your appearance at 10-30 a.m. on failure to appear before the Court the matter will be decided by the Hon'ble Court as per Law.

(BY THE ORDER OF THE COURT)
RAMAKRISHNA K., E.KURUMURTHY, Advocates
Plot No. 73, GA-I, SBH Colony, Saidabad, Hyderabad.